# ఆంధ్రభూమి

www.andhrabhoomi.net

సంపుటి 60 | సంచిక 163 | హైదరాబాద్ సిటీ | హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, రాజమహేంద్రవరం, అనంతపురం, కరీంనగర్, నెల్లూరు

శుక్రవారం, 13 మార్చి 2020 | 20 పేజీలు | ధర: రూ.3.00


**శుభోదయం:** కలియుగం-5121 • శాలివాహన శకం-1941 • శ్రీ చాంద్రమాన వికారి నామ సంవత్సరం • ఉత్తరాయణం • శిశిరఋతువు • ఫాల్గుణమాసం • కృష్ణపక్షం • తిథి: బహుళ చవితి మ.2.28 • నక్షత్రం: స్వాతి రా.7.31 • వర్జ్యం : రా.12.48 నుండి 2.18 వరకు • దుర్ముహూర్తం: ఉ.08.24 నుండి 09.12 వరకు, తిరిగి మ.12.24 నుండి 01.12 వరకు • రాహుకాలం: ఉ.10.30 నుండి 12.00 వరకు

- 9,600 పాయింట్ల దిగువకు నిఫ్టీ
- కరోనా వైరస్ తీవ్రతతో ప్రపంచ మార్కెట్లలో అమ్మకాల జోరు
- ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిక నేపథ్యం


# 'షాక్' మార్కెట్

## రూ.11.42 లక్షల కోట్లు ఆవిరి

## రికార్డు స్థాయిలో 2,919 పాయింట్లు పడిపోయిన సెన్సెక్స్

***కరోనా వైరస్ గురువారం స్టాక్ మార్కెట్‌ను కుదిపేసింది. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ)లో సెన్సెక్స్, జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ)లో నిఫ్టీ సూచీలు దారుణంగా పడిపోయాయి. కరోనా ప్రభావం తీవ్రమవుతున్న కొద్దీ బుల్ రన్‌కు దాదాపు బ్రేక్ పడుతూ, మార్కెట్లు బేర్ గుప్పిట్లోకి వెళ్లిపోతున్నాయి. సెన్సెక్స్ గత 23 నెలల కాలంలో ఎన్నడూ లేని రీతిలో 2,919.26 పాయింట్లు పతనంకాగా, నిఫ్టీ 868.25 పాయింట్లు పడిపోయింది. కేవలం ఒక్క రోజులోనే మదుపరులు సుమారు రూ.11.42 లక్షల కోట్లు నష్టపోయారంటే, బేర్ దెబ్బ ఏ స్థాయిలో ఉందో ఊహించుకోవచ్చు. కరోనా వైరస్‌ను మహమ్మారిగా ప్రకటించిన ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) ముున్ముందు సరైన చర్యలు తీసుకోకపోతే, పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారుతుందని హెచ్చరించింది. డబ్ల్యుహెచ్ఓ ప్రకటన నేపథ్యంలో, గురువారం మార్కెట్లు లావాదేవీలు ప్రారంభమైన మరుక్షణం నుంచే నష్టాల్లోకి జారుకున్నాయి. అమ్మకాల ఒత్తిళ్లు పెరగడంతో ఏ దశలోనూ కోలుకోలేదు. సూచీల పతనం మదుపరులను, స్టాక్ బ్రోకర్లను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. ట్రేడింగ్ ఎప్పుడు ముగుస్తుందా అన్న ఆందోళన ప్రతి ఒక్కరిలోనూ కనిపించింది. కరోనా వైరస్ కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలన్నీ అతలాకుతలమవుతున్నాయి. భారత్‌లోనూ అలాంటి పరిస్థితులే నెలకొంటున్నాయనడానికి సెన్సెక్స్, నిఫ్టీ సూచీల పతనమే నిదర్శనం.***

న్యూఢిల్లీ, మార్చి 12: స్టాక్ మార్కెట్లు గురువారం భారీగా పతనమయ్యాయి. ప్రాణాంతకమయిన కరోనా వైరస్ ప్రపంచ వ్యాప్తంగా వేగంగా వ్యాపిస్తుండటంతో గ్లోబల్ మార్కెట్లలో మదుపరులు ఉన్మాద రీతిలో అమ్మకాలు సాగించడంతో మార్కెట్లు భారీగా పతనమయ్యాయి. ఈ ప్రభావం దేశీయ స్టాక్ మార్కెట్లపైనా తీవ్రంగా పడింది. గురువారం ఒక్క సెషన్‌లోనే కొన్ని లక్షల కోట్ల మదుపరుల సంపద ఆవిరయిపోయింది. బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) సెన్సెక్స్ గతంలో ఎన్నడూ లేని రీతిలో గురువారం ఒక్క సెషన్‌లోనే ఏకంగా 2,919 పాయింట్లు కోల్పోయింది. ఇంట్రా-డేలో ఒక దశలో 3,204.30 పాయింట్లు పడిపోయిన ఈ సూచీ తరువాత కొద్దిగా కోలుకొని చివరకు క్రితం ముగింపుతో పోలిస్తే 2,919.26 పాయింట్ల (8.18 శాతం) దిగువన 32,778.14 పాయింట్ల వద్ద ముగిసింది. అదే విధంగా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) నిఫ్టీ క్రితం ముగింపుతో పోలిస్తే 868.25 పాయింట్లు (8.30 శాతం) దిగజారి 9,590.15 పాయింట్ల వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ ప్యాక్‌లోని అన్ని సంస్థల షేర్లూ గురువారం నష్టపోయాయి. ఎస్‌బీఐ అత్యధికంగా నష్టపోయింది. ఓఎన్‌జీసీ, యాక్సిస్ బ్యాంక్, ఐటీసీ, టైటాన్, బజాజ్ ఆటో, టీసీఎస్, ఇండస్‌ఇండ్ బ్యాంక్ తరువాత స్థానాల్లో నిలిచాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) కరోనాను ప్రపంచ వ్యాప్త వ్యాధిగా అభివర్ణించడంతో పాటు ఈ వ్యాధిని ఎదుర్కోవడానికి తగిన స్థాయిలో చర్యలు తీసుకోకపోవడం భయం పుట్టిస్తోందని ఆందోళన వ్యక్తం చేసిన తరువాత ప్రపంచ స్టాక్ మార్కెట్లు భారీగా నష్టపోయాయి. ఒక 'మహమ్మారి'గా ప్రకటించడమే ఈ భారీ పతనానికి నాంది పలికిందని చెప్పొచ్చు.



కరోనా వైరస్ వ్యాధి వ్యాప్తిని నియంత్రించడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వచ్చే 30 రోజుల పాటు బ్రిటన్ మినహా యూరప్ దేశాల నుంచి అమెరికాలోకి ఎవరూ ప్రవేశించకుండా నిషేధం విధించారు.

- ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలు ప్రజల పర్యటనలపై ఆంక్షలు విధిస్తున్నాయని, దీంతో ప్రపంచ ఆర్థిక మాంద్యం భయాలు పెరుగుతున్నాయని విశ్లేషకులు పేర్కొన్నారు.
- ప్రపంచ స్టాక్ మార్కెట్ల బాటలో భారత స్టాక్ మార్కెట్లు గురువారం గణనీయమయిన దిగువ స్థాయిల వద్ద ప్రారంభమయ్యాయి.
- ఆర్థిక వ్యవస్థపై కరోనా వైరస్ ప్రభావం గురించి మదుపరులు తీవ్ర ఆందోళనకు గురికావడం వల్ల మార్కెట్లు పడిపోయాయని మార్కెట్ నిపుణులు పేర్కొన్నారు.
- గ్లోబల్ స్టాక్ మార్కెట్లలో అమ్మకాల జోరుకు అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు భారీగా పడిపోవడం, రూపాయి విలువ దిగజారడం అనిశ్చితిని పెంచిందని వ్యాపారులు పేర్కొన్నారు.
- గురువారం ఇంట్రా-డేలో డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 49 పైసలు తగ్గి, 74.17 వద్దకు చేరింది.
- బ్రెంట్ ముడి చమురు ఫ్యూచర్స్ ధర 5.50 శాతం, ఒక బారెల్‌కు 33.82 డాలర్లకు తగ్గింది.
- ఇతర ఆసియా దేశాల మార్కెట్లలో షాంఘై 1.52 శాతం, హాంకాంగ్ 3.66 శాతం, సియోల్ 3.87 శాతం, టోక్యో 4.41 శాతం చొప్పున నష్టపోయాయి.
- యూరప్‌లో తొలి లావాదేవీలలో మార్కెట్లు ఆరు శాతం వరకు నష్టపోయాయి.

# ఇదో మహమ్మారి.. జాగ్రత్త

## కరోనాపై ప్రపంచ దేశాలను హెచ్చరించిన డబ్ల్యూహెచ్‌వో



మీడియాతో మాట్లాడుతున్న డబ్ల్యూహెచ్‌వో చీఫ్ తెడ్రోస్ అధనోమ్ ఘెబ్రెయేసుస్

**ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి**

న్యూఢిల్లీ, మార్చి 12: చైనాలో పుట్టి యావత్ ప్రపంచాన్ని హడలెత్తిస్తున్న కరోనా వైరస్‌ను ప్రపంచ ఆరోగ్య సంస్థ మహమ్మారిగా ప్రకటించింది. కరోనా వైరస్ రోజు, రోజుకు విస్తరిస్తూ తన విశృంఖలత్వాన్ని ప్రకటించుకుంటున్నందుకే ప్రపంచ ఆరోగ్య సంస్థ దీనిని మహమ్మారిగా ప్రకటించింది. కరోనా వైరస్ విషయంలో మేము ప్రమాద ఘంటికలను అతి బిగ్గరగా, స్పష్టంగా మోగించాము, ఇక జాగ్రత్తపడవలసింది ప్రపంచ దేశాలేనని ప్రపంచ ఆరోగ్య సంస్థ చీఫ్ తెడ్రోస్ అధనోమ్ ఘెబ్రెయేసుస్‌గా గురువారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ప్రపంచ దేశాల నాయకులు చిత్తశుద్ధితో గట్టి చర్యలు తీసుకుంటే కరోనా వైరస్‌ను అదుపు చేయవచ్చునని ఆయన చెప్పారు. అయితే, కొన్ని దేశాల నాయకులు కరోనా వైరస్‌ను అదుపు చేసేందుకు ఆశించిన స్థాయిలో చర్యలు తీసుకోవటం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేశాల అధినేతలు కరోనా వైరస్‌ను అదుపు చేసేందుకు గట్టి చర్యల తీసుకోవటం లేదని తెడ్రోస్ అధనోమ్ ఘెబ్రెయేసుస్ విమర్శించారు. కరోనా వైరస్ మూలంగా వ్యాపార సంస్థలు మూతపడుతున్నాయి, ఆటల పోటీలు ఆగిపోతున్నాయి, ఆర్థిక, సామాజిక, వ్యాపార, వాణిజ్య సంబంధమైన ప్రపంచ స్థాయి సమావేశాలు రద్దవుతున్నాయి. పలు ఐరోపా దేశాల విమాన సర్వీసులను అమెరికా నిషేధించటంతో విమానయాన సంస్థలు దిక్కుదోచని స్థితిలో పడిపోయాయి. పర్యాటక రంగం కుదేలైంది. పర్యాటక రంగం భారీగా దెబ్బతినటంతో హోటల్ పరిశ్రమ దివాళా తీసే ప్రమాదాన్ని ఎదుర్కొంటోంది. సౌదీ అరేబియా తదితర ఇస్లామిక్ దేశాలు ఇతర దేశాల వారిని తమ దేశంలోకి రానివ్వటం లేదు. భారతదేశం కూడా విజిటర్స్ వీసాలను రద్దు చేసింది. దీనితో ప్రపంచ స్థాయిలో భయానక వాతావరణం నెలకొంటొంది. కరోనా వైరస్ పలు దేశాలకు వ్యాపించటం పట్ల ప్రపంచ ఆరోగ్య సంస్థ తీవ్ర భయాందోళనను వ్యక్తం చేసింది. చైనాలో లక్షలాది మందికి సోకి వేలాది మందిని పొట్టన పెట్టుకున్న కరోనా వైరస్ ప్రస్తుతం 114 దేశాలకు విస్తరించి 4,291 మందిని తన పొట్టన పెట్టుకున్నదనీ, లక్షా 18 వేల మందికి సోకిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. కరోనా వైరస్‌ను అదుపు చేసేందుకు అత్యంత పటిష్టమైన చర్యలు తీసుకోవలసిందిగా ప్రపంచంలోని ప్రతి దేశానికి స్పష్టమైన సూచనలు చేశామని ప్రపంచ ఆరోగ్య సంస్థ

– మిగతా 6లో

# ప్రయాణాలకు దూరంగా ఉండండి

- కరోనా వైరస్‌పై దేశ ప్రజలకు ప్రధాని మోదీ పిలుపు



**ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి**


న్యూఢిల్లీ, మార్చి 12: కరోనా వైరస్‌ను అదుపు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందని భరోసా ఇచ్చిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వైరస్ వ్యాపించకుండా చూసేందుకు ప్రయాణాలు, పర్యటనలు, పెద్ద, పెద్ద సభలు, సమావేశాలకు దూరంగా ఉండాలని దేశ ప్రజలకు హితవు చెప్పారు. దేశ ప్రజలందరి భద్రత కోసం కేంద్ర ప్రభుత్వంతోపాటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పలు చర్యలు తీసుకుంటున్నాయని ప్రధాన మంత్రి తెలిపారు. వైద్య, ఆరోగ్య సేవలను మరింత పటిష్టం చేయటం, ఔషధాలను అందుబాటులో పెట్టటంతోపాటు విదేశీయుల రాకను అరికట్టేందుకు వీసాల రద్దు వంటి పలు చర్యలు తీసుకుంటున్నామని నరేంద్ర మోదీ తెలిపారు. కేంద్ర మంత్రులు కొంత కాలం పాటు విదేశీ పర్యటనలకు వెళ్లరని ఆయన చెప్పారు. అవసరం లేని ప్రయాణాలు, పర్యటనలు చేయవద్దు, పెద్ద సంఖ్యలో గుమిగూడవద్దని ఆయన గురువారం పలు ట్వీట్ల ద్వారా ప్రజలకు సూచించారు. కరోనా వైరస్ భయాందోళనకు 'నో' చెప్పాలి, ముందు జాగ్రత్తలకు 'యస్' చెప్పాలని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు


– మిగతా 6లో


ఢిల్లీ అల్లర్లలో 'విదేశీ హస్తం' 6

రాష్ట్ర ఎన్నికల ముఖ్య అధికారిగా శశాంక్ 6


రాజ్యసభ అభ్యర్థులుగా బీ-ఫామ్ అందజేసిన అనంతరం కేశవరావు, కేఆర్ సురేష్‌రెడ్డితో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు






# రాజ్యసభకు కేకే, కేఆర్

- కేశవరావు, సురేష్ రెడ్డి పేర్లను ఖరారు చేసిన టీఆర్ఎస్
- ప్రకటించిన పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్

**ఆంధ్రభూమి బ్యూరో**

హైదరాబాద్, మార్చి 12: రాజ్యసభ అభ్యర్థుల ఉత్కంఠ వీడింది. టీఆర్ఎస్ తరపున రాజ్యసభ అభ్యర్థులుగా రాజ్యసభ సభ్యుడు, పార్టీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు కే కేశవరావుకు తిరిగి అవకాశం కల్పించడంతో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ స్పీకర్ కేఆర్

– మిగతా 6లో

# ఎంపీ అభ్యర్థుల ఖరారుతో ఎమ్మెల్సీలకు పెరిగిన పోటీ

- నిజామాబాద్ నుంచి మాజీ ఎంపీ కవితకు అవకాశం?
- గవర్నర్ కోటాలో దేశపతి, రాజమల్లు, గుండు సుధారాణి, శ్రవణ్‌కుమార్‌రెడ్డి?

**ఆంధ్రభూమి బ్యూరో**

హైదరాబాద్, మార్చి 12: రాజ్యసభ అభ్యర్థుల ఎంపికతో ఉత్కంఠ వీడటంతో ఈ సీటు కోసం పోటీ పడిన నేతలు తమకు కనీసం ఎమ్మెల్సీగానైనా అవకాశం ఉంటుందేమోనని ఆశిస్తున్నారు. అయితే, రాజ్యసభ సీటుకు పోటీపడిన మాజీ ఎంపీలు ఎవరూ ఎమ్మెల్సీ స్థానంపై పెద్దగా ఆసక్తి కనబర్చడం లేదని తెలిసింది. దీంతో మిగతా నాయకులు మాత్రం ఎమ్మెల్సీతో సర్దిపెట్టుకోవడానికి కూడా

– మిగతా 6లో

# బిచ్చం కాదు.. రాజ్యాంగ హితం

## కేంద్రం పన్నుల వాటా విధిగా ఇవ్వాల్సిందే

- కాంగ్రెస్‌కు ఇంకా బుద్ధిరాలేదు
- బీజేపీ అధికార దుర్వినియోగం
- రెండు పార్టీలూ అట్టర్‌ఫ్లాప్: సీఎం కేసీఆర్

**ఆంధ్రభూమి బ్యూరో**

హైదరాబాద్, మార్చి 12: కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు బిచ్చం కాదని, రాజ్యాంగ హితమని ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు గురువారం పేర్కొన్నారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చ సందర్భంగా బీజేపీ సభ్యుడు టీ రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్రంగా స్పందించారు. కేంద్రం పాలనలో బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీలూ అట్టర్‌ఫ్లాప్ అయ్యాయని సీఎం కేసీఆర్ చెప్పారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ చేసిన నిర్వాకాలతో బీజేపీ వాళ్లు ఉద్ధరిస్తారని నమ్మి ప్రజలు ఓట్లు వేశారని అన్నారు. ఈ దేశం అందరిదీనని, పన్నుల వసూలుకు ఒక మార్గనిర్దేశానికి చట్టాన్ని పెట్టుకున్నారని, దాని ప్రకారమే ఎవరైనా నడుచుకోవాలని అన్నారు. ప్రతిసారీ కేంద్రం సెంట్రల్ డివల్యూషన్ పేరిట తామేదో

– మిగతా 6లో